పనులు సకాలంలో పూర్తి చేయండి

అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అన్నారు. మంగళవారం మాగంటిని ఆయన క్యాంప్ కార్యాలయంలో యూసుఫ్‌గూడ సర్కిల్-19 డీసీగా నియమితులైన జకీయ సుల్తానా మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

- వెంగళరావునగర్

చీరలతో అలంకరణ

అమ్మవారి ఆశీస్సులు ఉండాలని భూలక్ష్మి ఆలయం కమిటీ అధ్యక్షుడు తోట శివకుమార్ ముదిరాజ్ ఆకాంక్షించారు. మంగళవారం నారాయణగూడ లోని భూలక్ష్మి దుర్గాదేవి ఆలయంలో అమ్మవారిని వెయి చీరలతో అలంకరించి పూజలు చేశారు. మహిళలు లలితాసహస్ర నామ పారాయణం చేసి భక్తి గీతాలను ఆలపించారు. అనంతరం అన్న దానం కార్యక్రమం జరిగింది. కార్య క్రమంలో ఆలయ కమిటీ చైర్మన్లు శ్రీనివాస ప్రసాద్, ఐలమ్మ, కోశాధికారి కృష్ణ, ఆర్గనైజింగ్ గోవింద్, అడ్వైజర్ సంధ్య పాల్గొన్నారు.

- హిమాయత్ నగర్

సెల్‌ఫోన్ లాక్కొని పరార్

వెంగళరావునగర్ : పుట్‌పాత్‌పై వెళ్తున్న ఓ యువతి సెల్‌ఫోన్ లాక్కొని దొంగ పరారైన ఘటన మధురానగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. కర్ణాటక, బీదర్‌కు చెందిన భాగ్యశ్రీ ఎల్లారెడ్డి గూడ అంబేద్కర్ నగర్‌లో ఉంటుంది. సోమవారం సాయంత్రం విధులు ముగించుకుని అమీర్‌పేట్ మెట్రోస్టేషన్ నుంచి కిందకు దిగి పుట్‌పాత్‌పై వెళ్తుండగా.. ఎదురుగా వచ్చిన ఓ దొంగ ఆమె సెల్‌ఫోన్ లాక్కుని పరారయ్యాడు. భాగ్యశ్రీ కిందపడి గాయాలపాలైంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

PUBLIC NOTICE

The general public are hereby informed that **Mr. Eslavath Shoban Naik S/o. Mr. Eslavath Raju Naik** is proposing to mortgage the below mentioned property in favor of my client RBL Bank Ltd., having one of its office at Ameerpet, Hyderabad. This notice is caused calling for any claims, objections whatsoever in this regard. In the event of any such claim /objection etc., they may contact the undersigned in the below mentioned address with all relevant documents within (7) days from the date of publication of this notice. In case, no objections are received, my client will proceed further and accept the mortgage, treating that no claims, objections or disputes on the said property. Thereafter, no claims are entertained.

Schedule of Property

All that the House bearing Municipal No.8-2-269/19/33, (PTIN. 1100881946) admeasuring 100.00 Sq Yards or 83.61 Sq. Meters in Sy. No.403, situated at Road No.2, Indiranagar, Banjara Hills, Shaikpet Village, Hyderabad and bounded by:- North: H.No. 8-2-269/19/34, South: H.No.8-2-269/19/28/A, East: Road, West: H.No.8-2-269/19/74.

Sd/- **K. RAJA GOPAL REDDY,**
Advocate
Flat No. 105, Sai Swaroop Apartments, Lane beside to Hotel Central Park Hyderaguda, Hyderabad -29
Mobile Nos:040-23210728, 9866313940

PUBLIC NOTICE

The general public are hereby informed that **Mr. Dulla Chander Rao S/o. Dulla Subbanna** is proposing to mortgage the below mentioned property in favor of my client Kisetsu Saison Finance (India) Pvt. Ltd, having one of its office at Ameerpet, Hyderabad, representing that, he is the owner in respect of the said property for more than 25 years. This notice is caused calling for any claims, objections whatsoever in this regard. In the event of any such claim/objection etc., they may contact the undersigned in the below mentioned address with all relevant documents within (15) days from the date of publication of this notice. In case, no objections are received, my client will proceed further and accept the mortgage, treating that no claims, objections or disputes on the said property. Thereafter, no claims are entertained.

Schedule of Property

All that the House property bearing Municipal No. 8-2-293/82/B/94 (Vide its PTI No. 1100852594) on Plot No. 94 (consisting of Ground, first and Second floors) admeasuring 171.0 Sq. yards or 143.0 Sq. meters, situated at Road No. 10-C, Jubilee Hills, Hyderabad and bounded by: North by: Neighbours house No. 8-2-293/82/94/A/1, South by: Neighbours house No. 8-2-293/82/B/93, East by: 25'-00" wide road, West by: 40'-00" wide road

Sd/- **K. RAJA GOPAL REDDY,**
Advocate
Flat No. 105, Sai Swaroop Apartments, Lane beside to Hotel Central Park Hyderaguda, Hyderabad -29
Mobile Nos:040-23210728, 9866313940

కాంగ్రెస్ గూండాల దాడిని ఖండిస్తున్నాం

ఖైరతాబాద్, సెప్టెంబర్ 3 : ఖమ్మం జిల్లాలో వరద బాధితులకు సహాయం అందించేందుకు వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కాంగ్రెస్ గూండాల దాడిని ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి ఖండించారు. తెలంగాణ భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మాజీ మంత్రులు టి. హరీశ్ రావు, పువ్వాడ అజయ్, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజులపై దాడి చేయడం కాంగ్రెస్ చేతకాని తనానికి నిదర్శనమన్నారు. వరద సహాయక చర్యల్లో సీఎం సర్కారు విఫలమైందన్నారు. బాధితుల గోడు తెలుసుకొని వారికి సహాయం అందించేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై దాడి హేయమైన చర్య అన్నారు. ఎన్ని దాడులు చేసినా ప్రజల వద్దకు బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లకుండా ఆపలేరని, కాంగ్రెస్ చేతకాని, దద్దమ్మ పాలనను ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.

దాడులకు హరీశ్‌రావు భయపడడు

మైలార్‌దేవ్‌పల్లి : వరద బాధితులను పరామర్శించటానికి వెళ్లిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు బృందంపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని అత్తాపూర్ డివిజన్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రెబ్బ సదానంద్ అన్నారు. కాంగ్రెస్ నాయకులు గుండాలుగా ప్రవర్తించి రాళ్ల దాడి చేయడం వెనుక సీఎం బాధ్యత వహించాలన్నారు. బాధితులకు మనోధైర్యం కల్పించేందుకు వెళ్లిన హరీశ్‌రావు బృందంపై దాడి చేయడం వారి అవివేకమేనన్నారు. సాయం చేయడం చేతకాక బీఆర్ఎస్ నాయకులపైన భౌతికదాడులకు పాల్పడడం హేయమైన చర్య అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందదిందని దానిని కప్పిపుచ్చుకునేందుకు దాడులకు దిగిడం పిరికిపంద చర్య అని అన్నారు. అది పోలీసుల సమక్షంలో దాడులకు పాల్పడడం పక్కా ముందస్తు ప్రణాళికగానే పరిగణించుకోవాలన్నారు. తక్షణం తుమ్మల గుండాలపైన పోలీసులు నాన్‌బెయిలెబుల్ కేసులు నమోదు చేయాలన్నారు. హరీశ్‌రావు పర్యటనలో వచ్చిన స్పందనని చూసి ఓర్వలేకనే ఇలాంటి దాడులకు పాల్పడడంతో ఖమ్మం ప్రజలకు కాంగ్రెస్ పాలనపై వ్యతిరేకత వచ్చిందన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి గోవర్ధన్‌రెడ్డి

'నైతిక విలువలు లోపిస్తున్నాయి'

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జమాతే హింద్ ప్రతినిధులు

ఖైరతాబాద్, సెప్టెంబర్ 3 : మహిళలు, బాలికలపై జరుగుతున్న హింసాత్మక ఘటనలకు నైతిక విలువలు లోపించడమే కారణమని జమాతే ఇస్లామిహింద్ మహిళా విభాగం ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. నైతిక విలువలను పెంపొందించేందుకు నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు హింద్ క్యాంపెయిన్ కన్వీనర్ డాక్టర్ అస్రా మోహ్సిన తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం క్యాంపెయిన్ పోస్టర్‌ను ఖతీజ మోహవీన్, సాజిదా బేగం, ఇస్రాత్‌బాను తో కలిసి ఆవిష్కరించారు. నైతిక విలువలు పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, జనసమూహాలు అధికంగా ఉండే ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తామన్నారు.

మున్సిపాలిటీల్లో సమస్యలు పరిష్కరించాలి



రంగారెడ్డి జిల్లాలోని మున్సిపాలిటీల సమావేశంలో ఎమ్మెల్యేలకు వినతి పత్రం అందజేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్లు

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 3 : మున్సిపాలిటీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని రంగారెడ్డి జిల్లా మున్సిపాలిటీల ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. మంగళవారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఓ ఫాంహౌస్‌లో రంగారెడ్డి ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రకాశ్ గౌడ్, కాలె యాదయ్యలతో పాటు శంషాబాద్, అమన్‌గల్, బడంగ్‌పేట్, ఇబ్రహీపట్నం మున్సిపాలిటీలకు చెందిన చైర్మన్లు, వైస్ చైర్మన్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలకు మున్సిపాలిటీలోని పలు సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈఈసీఎల్‌ను రద్దు, కనీస మరమ్మతులు, మున్సిపల్ పరిధిలోని హెచ్ఎండీఏ అనుమతులకు మున్సిపల్ నుంచి ఎన్‌వోసీ జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. హెఎండబ్ల్యూఎస్ఎస్‌బీ వాటర్ సరఫరాలో ట్యాప్ కనెక్షన్లను రెగ్యూలర్ చేయాలని, మున్సిపల్‌లోని జనాభాకు అనుగుణంగా సిబ్బందిని నియమించుకునే విధంగా అనుమతులు ఇవ్వాలని సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మాణం చేశారు. ఎమ్మెల్యేలకు తీర్మాణం పత్రాలను అందజేశారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకుపోయి రంగారెడ్డి జిల్లాలోని మున్సిపాలిటీల సమస్యలను పరిష్కారం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో బడంగ్‌పేట్ మేయర్ పారిజాత, శంషాబాద్ చైర్‌పర్సన్ సుష్మాతో పాటు ఆయా మున్సిపల్ చైర్మన్లు పాల్గొన్నారు.

తాగునీటి నాణ్యతను పరిశీలించాలి

తాగునీటి నాణ్యతను పరిశీలించాలని జల మండలి డివిజన్ - 6 జనరల్ మేనేజర్ ఎస్.హరిశంకర్ అధికారులను ఆదేశించారు. సరఫరాలో తగ్గిన ప్రెజర్‌ను పరిశీలిస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. మంగళవారం డివిజన్-6 పరిధిలోని ఎస్ఆర్ నగర్ సెక్షన్ ఎస్ఆర్టీ కాలనీ ప్రాంతాల్లో పర్యటించి నీటి నాణ్యతను పరిశీలించారు. కార్యక్రమంలో బోరబండ సెక్షన్

మేనేజర్ జె.శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

- జూబ్లీహిల్స్

బాధ్యత మరింత పెరిగింది

తెలంగాణ ఉద్యమంలో అధిక సమయం వెచ్చించి, ఉద్యోగులకు సహకరిస్తున్న అడ్మిని స్ట్రేటివ్ ఆఫీస్ సూపరింటెండెంట్ జె. ప్రభాకర్ రెడ్డికు ప్రతిభా పురస్కార్ అవార్డు అందజేశారు. జూనియర్, సీనియర్ అసిస్టెంట్ నుంచి సూపరింటెండెంట్‌గా ఎదిగినా.. అందరితో సోదరాభావంతో ఉంటూ సహకారం అందిస్తుండడం విశేషం. అవార్డు రావడంతో బాధ్యత మరింత పెరిగిందని ప్రభాకర్ రెడ్డి అన్నారు.

- వ్యవసాయ యూనివర్సిటీ

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్

మణికొండ, సెప్టెంబర్ 3 : సీజనల్ వ్యాధులు ప్రభలకుండా అధికారులు, సిబ్బంది చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని నార్సింగి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ కార్యాలయంలో సీజనల్ వ్యాధులపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు వ్యాధులపై అవగాహనను మరింత విస్తృతం చేయాలన్నారు. ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా చూడాలన్నారు. రోడ్లపై వరద నీరు, మురుగు నీరు నిలిచిపోకుండా చర్యలు చేపట్టాలన్నారు. నాలాలు, చెరువుల్లో దోమలు వృద్ధి చెందకుండా దోమల నివారణ స్ప్రే, ఆయిల్ బాల్స్‌ను వేయాలన్నారు. ప్రజలు చాలా కాలంగా నిల్వ చేసి ఉంచిన కొబ్బరిబొండాలు, కుండాలు, టైర్లు, ట్యూబ్‌లు తొలగించి శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మన ఇంటితో పాటు పరిసరాలు పరిశుభ్రంగ ఉంటేనే అందరు ఆరోగ్యంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్లు, సిబ్బంది, మున్సిపల్ జవాన్లు, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరం

పరీక్షలు నిర్వహిస్తున్న నేత్ర వైద్య నిపుణులు, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ప్రతినిధులు

జూబ్లీహిల్స్, సెప్టెంబర్ 3 : విద్యార్థులకు కంటి సమస్యలు దరిచేరకుండా ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ అధ్యక్షుడు బాలకోటి రెడ్డి అన్నారు. మంగళవారం సికింద్రాబాద్ కవాడిగూడలోని మేకలమండి ప్రభుత్వ పాఠశాలలో ' పుష్పగిరి వెటిరో రెటీనా ఇనిస్టిట్యూట్, వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్' సౌజన్యంతో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. 230 మంది విద్యార్థులకు, సిబ్బందికి పరీక్షలు నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ ఆధ్వర్యంలో అవసరమైన వారికి ఉచితంగా అద్దాలు అందజేశారు. విద్యార్థుల దంత సమస్యలు పరిష్కరించేందుకు హైదరాబాద్ ప్రభుత్వ డెంటల్ కళాశాల సౌజన్యంతో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టూత్ పేస్ట్‌లు, బ్రష్‌లు అందజేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ రొటేరియన్లు లక్ష్మి, రమ, కుమారస్వామి, మధుకర్ రంజన్ పాల్గొన్నారు.

జీహెచ్ఎంసీ ఆఫీస్‌లో వైద్యశిబిరం ప్రారంభం

రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో పనిచేసే అధికారులు, సిబ్బంది అందరూ విధిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ రవికుమార్ అన్నారు. మంగళవారం జీహెచ్ఎంసీ కార్యాలయంలో రోటరీ క్లబ్ సహకారంతో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని డీసీ ప్రారంభించారు. డీసీ మాట్లాడుతూ.. రెండు రోజుల

పాటు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు, పారిశుధ్య కార్మికులు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

- బండ్లగూడ

పర్యావరణహిత గణపతులనే పూజించాలి

విత్తన గణపతుల పంపిణీ నేపథ్యంలో జెండా ఊపి ప్రారంభిస్తున్న నిర్వాహకులు

బడా గణేశ్ వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న విక్రమ్‌సింగ్ మన్

డీన్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో..

సిటీబ్యూరో, సెప్టెంబర్ 3 (నమస్తే తెలంగాణ) : వినాయకచవితి పర్వదినాన పర్యావరణ హిత గణపతులను పూజించాలని కోరుతూ పది వేల విత్తన గణపతుల ఉచిత పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ (సేల్స్ అండ్ మార్కెటింగ్) సీనియర్ ఉపాధ్యక్షుడు పి. చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఈ మేరకు విత్తన గణపతుల ప్రతిమలతో కూడిన వాహనాలను డీజీఎం చేతన్ పింపాల్ ఖుటేతో కలిసి ప్రారంభించారు. నగరంలోని వివిధ అపార్ట్‌మెంట్లు, గేటెడ్ కమ్యూనిటీ, కాలనీల్లో ఈ విత్తన గణపతులను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

మహాగణపతి నవరాత్రోత్సవాల ఏర్పాట్ల పరిశీలన

ఖైరతాబాద్ : ఖైరతాబాద్ మహాగణపతి నవరాత్రోత్సవాల ఏర్పాట్లను పోలీసు ఉన్నతాధికారులు మంగళవారం పరిశీలించారు. అదనపు కమిషనర్ విక్రమ్ సింగ్ మన్, ట్రాఫిక్ విభాగం అడిషనల్ కమిషనర్ పి. విశ్వప్రసాద్ నేతృత్వంలో పోలీసు అధికారుల బృందం బడా గణేశ్ వద్ద కలియతిరిగారు. ఖైరతాబాద్ రైల్వే గేటు, న్యూసీఐబీ క్వార్టర్స్, సెన్సేషన్ థియేటర్, మింట్ కాంపౌండ్ దారులను పరిశీలించారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీతో చర్చించారు. బారికేడింగ్, ఎంట్రీ, ఎగ్జిట్‌లు, క్యూలైన్లు, సీసీ కెమెరాల వ్యవస్థపై ఉత్సవ కమిటీ సభ్యులతో మాట్లాడారు. పర్యటనలో డీసీపీ అశోక్ కుమార్, సెంట్రల్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ బి. ఆనంద్ సైఫాబాద్ ఏసీపీ ఆర్.సంజయ్ కుమార్, ట్రాఫిక్ ఏసీపీ బి. ఎర్నా, ఖైరతాబాద్, సైఫాబాద్ ఇన్‌స్పెక్టర్లు ఎస్. రాజశేఖర్, రాఘవేంద్ర, డీఐ ధర్మారావు పాల్గొన్నారు.

అగ్రివర్సిటీలో మట్టి గణపతులు

వ్యవసాయ యూనివర్సిటీ : ప్రొ.జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలకు రంగులద్దీ సరసమైన ధరలకు విక్రయిస్తున్నారు. 2014 ప్రారంభమై కమ్యూనిటీ సైన్స్ విద్యార్థులకు పాఠ్యాంశంగా ,నేచురల్ డైయోప్రాసెసింగ్ , ఇంకుబేషన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అప్పేరియల్ టెక్స్ టైల్స్ విభాగంచే మట్టి వినాయకులకు సహజ రంగులద్ది సరసమైన ధరలకు విక్రయిస్తున్నారు. ఎనిమిది ఇంచుల నుంచి ఐదు ఫీట్ల వరకు ఉన్న వినాయక విగ్రహాలకు రూ. 130 నుంచి రూ. 20, 900 వరకు విక్రయిస్తున్నారు.

మట్టి గణపతులను పూజిద్దాం..

బీజేఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో..

హిమాయత్‌నగర్, సెప్టెంబర్ 3: పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని బాబు జగ్జీవన్ రామ్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ్ కుమార్ అన్నారు.మంగళవారం నారాయణగూడలోని డిగ్రీ కాలేజీ ఆవరణంలో మట్టి గణపతులను తయారు చేసి వాటి వినియోగం ఆవశ్యకతను తెలియజేస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామలక్ష్మి, అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సునీత, జాస్మిన్ పాల్గొన్నారు.

800 కిలోలు పీడీఎస్ బియ్యం పట్టివేత

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 3 : పీడీఎస్ బియ్యం తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్న ఘటన మంగళవారం శంషాబాద్ రూరల్ పీఎస్ పరిధిలో జరిగింది. సీఐ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం గొల్లపల్లి సమీపంలో టీఎస్ 07 హెచ్‌సీ 9042 ద్విచక్ర వాహనంపై ఓ వ్యక్తి అనుమానస్పదంగా వెళ్తుండగా పెట్రోలింగ్ పోలీసులు వెంబడించారు. అతడు రోడ్డు పక్కన తెల్లసంచుల వద్దకు వెళ్లినాడు. అక్కడ చూడగా 16 సంచుల పీడీఎస్ (రేషన్) బియ్యం ఉన్నాయి. సంచిలో 50 కిలోల చొప్పున మొత్తం 800 కిలోలున్నాయి. బియ్యాన్ని స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించి తరలిస్తున్న శంషాబాద్ పట్టణానికి చెందిన రేహాన్ బాబాను అరెస్టు చేశారు. కేసు దర్యాప్తులో ఉన్నది.

CAUTION NOTICE

The general public are hereby cautioned and informed that my client **M/s. Kaiser & Associates,** rep. by its Managing Partner, Sri. Kaiser S/o. Late S.B.Ahmed, R/o. Plot No. 711, Road No. 36, Jubilee Hills, Hyderabad, is the Regd. AGPA holder in respect of the land admeasuring Ac. 30-00 out of Ac.37-15 Gts, Covered in Sy. Nos. 104/1, 105/1, 106/1, 107/1, 108/1, 109/1 & 113/1, situated at **Puppalaguda Village, Rajendranagar Mandal (Now Gandipet Mandal), R.R.District.** upon the request of **Syed Farook Hussain, S/o. Late Syed Faik Hussain, R/o. Flat No. 509, Gulrcz Apartments, Somajiguda, Hyderabad,** believing the version of the said person my client has attested his signatures over a Un-Registered Agreement dt.08-05-2024 without receiving any amount as sale consideration, only believing the version of the above known person, my client has handed over said attested copy of Agreement on his name, subsequently since he failed to pay any sale consideration and also failed return the said agreement my client got issued a legal notice dt. 02-07-2024 which was also refused by him for illegal monetary gains. Recently my client came to know that, the above said person styling himself as Agreement holder of my client's property and also trying to create third party sales without the knowledge and consent of my client. As a matter of fact the above person has got no right, interest nor any Agreement with my client inrespect of the above property.

Therefore the Public in General are hereby cautioned that the above said Mr. **Syed Farook Hussain, S/o. Late Syed Faik Hussain,** is not having any Agreement or sale transaction with my client inrespect of the above referred property, hence any person or persons deals with the above said person or his associates basing on some fictitious deed or Agreement inrespect of above referred my client's land they are doing so at their own risk and any such sale transaction shall not be having any legal binding over my client.

M/S. M. BHEESHMA CHARY, SK. ASIF PASHA, Advocates,
Office: D.No. 3-2-1/2, 1st Floor, Nimboliadda, Kachiguda, Hyderabad-500027. **Cell. No. 9441223721**

వరద తగ్గింది.. బురద నిలిచింది

జూబ్లీహిల్స్, సెప్టెంబర్ 3 : కురిసిన వర్షాలతో రోడ్లు జలమయం కాగా.. బురద మేటలు దర్శనమిస్తున్నాయి. నాలాలు, డ్రైన్ల నుంచి కొట్టుకొచ్చిన బురద ఇండ్ల ఎదుట చేరి దుర్గంధంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. వరద నీరు పోయే దారిలేక రాకపోకలు, వీధి వ్యాపారాలు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఎట్టకేలకు వర్షం తెరిపిచ్చినా.. వరద తొలగినా బురద రోడ్లు ప్రజలకు అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. జూబ్లీహిల్స్ రోడ్ నం. దుర్గా భవాని నగర్ బస్తీలో బురదతో నిండిన రోడ్లతో ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోయారు. ఇకనైనా జీహెచ్ఎంసీ అధికారులు స్పందించి రోడ్లపై బురద మేటలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

వర్షాలకు దెబ్బ తిన్న డ్రైనేజీ వ్యవస్థ

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్ 3 : భారీ వర్షాలకు డ్రైనేజీ నీరు పొంగి ఇండ్లలోకి చొచ్చుకు వస్తుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. సమస్యను జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులకు వివరిస్తే మా పరిధికి రాదని ఒకరికొకరు తప్పించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాబుల్‌రెడ్డినగర్‌లో డ్రైనేజీ నీరు ఏరులైపారుతున్నది. సమస్యను పరిష్కరించకుంటే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని నవయువ యూత్ క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షులు రమేశ్ రెడ్డి పేర్కొన్నారు.

అస్తవ్యస్తంగా మారిన విఘ్నేశ్వర కాలనీ

బండ్లగూడ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్లన్ని అస్తవ్యస్తంగా మారాయి. ఇటీవల కురిసిన వానలతో మట్టి రోడ్లు అధ్వానంగా ఉండటంతో ప్రజలు అవస్థలు ఎదుర్కొంటున్నారు. కార్పొరేషన్ పరిధిలోని విఘ్నేశ్వర కాలనీలో రోడ్లు దీనస్థితిలో మారడంతో ప్రజలు ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. రెండు నెలల క్రితం డ్రైనేజీ లైన్ల నిర్మాణం కోసం రోడ్లన్నీ తవ్వి వదిలి వేయడంతో పాటు వానలు కురవడంతో రోడ్లు బురదతో నిండాయి. దీంతో కాలనీ ప్రజలు రాకపోకలకు అనేక అవస్థలు పడుతున్నారు. ప్రతిరోజు ప్రమాదాలకు గురి అవుతున్నట్లు కాలనీ వాసులు పేర్కొంటున్నారు. కార్పొరేషన్ అధికారులకు కూడా ఫిర్యాదులు చేశామని ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

బండ్లగూడ : విఘ్నేశ్వర కాలనీలో అధ్వానంగా మారిన మట్టి రోడ్లు